"డార్లింగ్.."

"నేనంటె మీకెంత ప్రేమ?"

"నువ్వు నాపాలిటి భాగ్య దేవతవు...కాదు...కాదు ప్రేమదేవతవు"

"అసలు నాలో ఏముందని మీరు నన్ను ప్రేమించారు?"

"అబ్బ! మాటల్లో అరితేరినదానివి ఏముందని అడుగుతున్నావా? ఏదీ ఇటు తిరుగు!"

మళ్లీ అవే ఆలోచనలు కామేశ్వరిని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. రోడ్డువైపు నున్న కిటికీదగ్గర కుర్చీ వేసుకుకూర్చుని ఊహాలోకంలో విహరిస్తున్న కామేశ్వరి మదిలో విశ్వం మెదిలాడు.

"ఎవరో విశ్వమట! పాతికేళ్లుంటాయట! చాలా తెలివైనవాడట! చూడడానికి చాలా అందంగా ఉంటాడట!"

కామేశ్వరి పెదవులమీద చిరుదరహాసం మెరిసింది.

"తనకు మొట్టమొదట విశ్వం పరిచయమైనది ఈ మాటలతోనే కదూ?"

ఇప్పుడు తన మనసులోని విషయాన్ని చెబితే ఎవరైనా నమ్మగలరా? అసలు విశ్వాన్ని తనింత వరకూ చూడనేలేదు. అయినా ఈ మూడు రోజులనుంచీ, ఖాళీగా ఉన్న పక్కవాటాలోకి అతను వస్తాడని తెలిసినప్పటినుంచి అతను తన కెంత దగ్గరివాడైపోయాడు?

తమ పక్కవాటా ఖాళీ అయి పదిహేను రోజులు కావస్తోంది. ఖాళీ అయితే ఆమెకేం? అలాంటి వాటాలు పదో, పన్నెండో ఉన్న ఆ రెండంతస్తుల మేడలో ఎన్నో వాటాలు ఖాళీ అవుతూ ఉంటాయి. మళ్లీ వస్తూనే ఉంటారు. దానితో ఆమెకేం సంబంధం లేదు.

కాని ఏదో సంబంధమున్నట్టు ఆమె హృదయం ఆరాట పడుతోంది. వాటాలు ఖాళీ అయిన తరువాత అద్దెకు ఎవరైనా వచ్చితీరాలి కదా? "అలా వచ్చేవాళ్లు ఒక కాలేజీ స్టూడెంటే అయి ఉండాలి.... అందమైన యువకుడే అయి ఉండాలి...." అని ఇంటి యజమాని రూల్సేమీ చేయకపోయినా, ఒకవేళ అలాంటి అందమైన యువకుడు ఆ ఇంట్లో అద్దెకు దిగి తనకూ, అతనికీ పరిచయమైతె? ఆ బిల్డింగు మొత్తం మీద అందాలరాణి అనిపించుకున్న తనను అతను ప్రే.... మి.... స్తె.... ? (ప్రేమించకుండా ఉండగలడా?) తరువాత ఏమవుతుంది? ఏమవుతుందో?

ఖాళీ వాటా గురించి తన మస్తిష్కంలో జరిగే కోలాహలం గుర్తుకొచ్చి ఒక్కోసారి తనలో తనే నవ్వుకునేది కామేశ్వరి. మరోసారి ఏదో అవ్యకమైన భయంతో కంపించిపోయేది ఇంకోసారి కారణం లేకుండానే కోపం వచ్చేది. ఈ వెధవ ఖాళీవాటా కోసం తనలో ఎందుకింత ఆరాటం అని వాపోయేది. తన ఈ పిచ్చి ఉద్రేకానికి అంతే లేదా? ముసలివాడో, పడుచువాడో, అందగాడో, అనాకారో— ఎవరో ఒకరు— వచ్చి ఆ ఖాళీవాటాలో దిగకూడదూ?

రోజులు గడుస్తున్నకొద్దీ తనకూ, ఆ వాటాకూ ఏదో తెగని బంధం ఏర్పడసాగింది,

తను ఎంత దూరం కావాలనుకున్నా ఆ వాటా అంత దగ్గరగా వస్తోంది. చివరికెలాగైతేనేం మూడు రోజుల క్రితం ఒక శుభవార్త గాలిలో తేలివచ్చి తన చెవిలో సోకింది.

ఆ రోజు రాత్రి కామేశ్వరి వంట గదిలో ఏదో పని చేస్తుండగా అదే బిల్డింగులో అద్దెకుంటున్న ఒకావిడ మరొకావిడతో ఏదో చెబుతోంది. పది పన్నెండు కాపురాలున్న ఆ బిల్డింగులో వాళ్ల మాటలు ఎవరికీ సరిగ్గా వినిపించక పోయినా, వాళ్ళు మాట్లాడుకుంటున్న విషయం తమ ఇంటి ప్రక్కనున్న ఖాళీ వాటా గురించి అని తెలియగానే చెవులు రిక్కించి వినసాగింది కామేశ్వరి. అస్పష్టంగా వినబడిన మాటలివి:

"అవునటండీ.... ఆ అబ్బాయిపేరు విశ్వమట! పాతికేళ్లుంటాయట! చాలా తెలివైన వాడట! అందంగా ఉంటాడట!"

"ఛీ! వెధవ గోల" ఆ గోలలో ఆ తరువాతి మాటలు తనకు వినపడనేలేదు.

అయినా ఆ విన్నమాటలకే ఆమె ఒళ్లు పులకరించింది.

విశ్వం! ఒక మామూలు పేరు. రెండక్షరాల ఒక శబ్దం. అయినా అందులో ఎంతటి దివ్య శక్తి ఇమిడి ఉంది?

మూడు రోజుల నుంచీ ఆ పేరును ఎన్నిసార్లు ఉచ్చరించిందో తను?

మొదట్లో 'ఆ అబ్బాయి పేరు విశ్వమట' అనిపించిన ఆ వ్యక్తి రానురాను తనకు దగ్గరవాడై తన హృదయంలో పీట వేసుక్కూర్చున్నాడు.

* * *

కామేశ్వరి హైదరాబాదు వచ్చి అయిదు నెలలు దాటాయి. తొలుచూరు కాన్పుకు పుట్టింట్కి

మొదటి బహుమతి రు. 650 లు పొందిన కథ

పెళ్లైన శాంత తనకు సాయంగా ఉండటానికి చెల్లెలు కామేశ్వరిని తనతోకూడా తీసుకువచ్చింది. హైదరాబాదులోని సిద్ధియంబర్ బజారులో రెండంతస్తుల బిల్డింగులో చివరనున్న మూడు గదుల వాటాలో అద్దెకున్నారు వాళ్లు. శాంత, ఆమె భర్త, చిన్నారి కూతురు ఉష— ఈ ముగ్గురు గల చిన్న సంసారం వాళ్లది.

ఉష కోసమే హైదరాబాదు వచ్చింది కామేశ్వరి. చంటిపిల్లతో శాంత ఒక్కర్తే అన్ని పనులూ చేసుకోలేదని తను సాయంగా ఉండటానికి వచ్చింది. అక్కయ్యంటె తనకెంతో ఇష్టం. ఆమెకు సహాయం చెయ్యడంలో అమితానందం పొందుతుంది తను. అంతేకాక హైదరాబాదు చూడాలన్న కోర్కె ఎన్నాళ్ళగానో తన మనసులో ఉండి, ఇప్పుడు అవకాశం కలిసి రావడంవల్ల వెంటనే ఒప్పుకుంది. అన్నిటికన్న ముఖ్యకారణం— తలచుకుంటేనే ఇప్పటికీ సిగ్గేస్తుందామెకు— తన తండ్రి మాటలు.

ఆమె తండ్రి కాకినాడకు దగ్గరలో ఉన్న ఒక పల్లెటూరిలో బడిపంతులు. ఇద్దరు కూతుళ్లు. ముగ్గురు కొడుకులు మొత్తం అయిదుగురు పిల్లలాయనకు. వాళ్లల్లో కూతుళ్లే పెద్దవాళ్లు. పెళ్లీడుకొచ్చారు. మగపిల్లలందరూ చిన్నవాళ్లు. పెద్ద కూతురు శాంత స్కూలుఫైనలు ప్యాసయింది. కామేశ్వరి కూడా స్కూలు ఫైనలుదాకా చదివి మానేసింది. రెండేళ్ల క్రితం అప్పచెల్లెళ్లిద్దరూ మేనమామ ఇంటికి విజయవాడ వెళ్లినప్పుడు పక్కింటికి అతిథిగా వచ్చిన ఒక యువకుడు శాంతను చూసి పెళ్లి చేసుకోవాలని ఇష్టపడ్డాడు. తిన్నగా వీళ్ల మేనమామ దగ్గరకు వచ్చి వివాహం గురించి ప్రస్తావించాడు. ఆ యువకుడు అందగాడే హైదరాబాదులో ఏదో ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నానన్నాడు. మంచి వాడిలాగే కనిపించాడు. సరే ఇక అడ్డేముంది ? ఎవరూ కలలోనైనా ఊహించనంత సులభంగా కట్నాల బాధ లేకుండా శాంత పెళ్లి జరిగిపోయింది.

—తన తల్లిదండ్రులకూ, అక్కయ్యకూ, చివరికి తనకూ కూడా ఎంతో ఆనందం కలిగిందప్పుడు. అసలు పట్నాల్లో, నగరాల్లో అందమైన అమ్మాయిల పెళ్లిళ్లన్నీ ఇలాగే జరుగుతాయట ! అందుకేగా తను అక్కయ్యతో బయలుదేరే ముందు తన తండ్రి నవ్వుతూ చెప్పాడు.

అప్రయత్నంగా తన చెవినిబడ్డ ఆ మాటలకు తన మేను పులకరించింది.

తనకు పెళ్లి ! అప్పుడే తనకు పెళ్లీడొచ్చిందేమిటి ?

తనకింకా పదహారేళ్లే అయినా తండ్రి మాటలు విని తను ఎంతో ఎదిగిపోయి నట్టనిపించింది.

ఇకిప్పుడు పెళ్లీడొచ్చింది. తను అక్కయ్యతో

తనకి హైదరాబాదు రావడం నగర వైభవాన్ని చూడడానికి కాదు, అక్కయ్యకు సాయం చెయ్యడానికి కూడా కాదు. తనకొక భర్త.... (ఛీ ! సిగ్గేస్తోంది బాబూ !)

హైదరాబాదు వచ్చిన తరువాత తన కోరికలన్నీ తలక్రిందులై పోయాయి. ఆ రోజు తన తండ్రి వేళాకోళాల కన్నా మాటల్లోంచి ఉద్భవించిన, తన హృదయ కవాటాన్ని తెరిచిన ఆ వరుడు ఇంతవరకూ రానేలేదు.

కామేశ్వరికి కారణం లేకుండానే కోపం వస్తుంది ఒక్కొక్కసారి— తన అక్కయ్య మీద, తన తండ్రిమీద.

ఇల్లేమో రెండంతస్తుల పెద్ద బంగళా' ఎత్తుగా ఉంటుంది స్వర్గానికి సమీపంగా, కాని అక్కడినుంచి కనిపించేవన్నీ నరక దృశ్యాలే ! రోడ్డు కిరువైపులా రెండంతస్తుల, మూడంతస్తుల బంగళాలు. ఒక గది లేక రెండు గదుల అగ్గిపెట్టెలాంటి ఇళ్లలో అయిదారు మందిగల సంసారాలు, ఇవి ఒక ఇళ్లేనా ? పావురాల గూళ్లు నయం పిటికన్న.

రకరకాల మనుష్యులు. రకరకాల జీవితాలు. ఏమి జీవితం వీళ్లది ?

మొదట్లో హైదరాబాదు నగరపు యాంత్రికమైన జీవితానికి అలవాటు పడలేక పోయింది కామేశ్వరి. బావ ఉదయం తొమ్మిదింటికల్లా భోజనంచేసి ఆఫీసు కెళ్లిపోతాడు. బావ అటు వెళ్లగానే అక్కయ్య, తనూ భోజనం చేస్తారు. తను తరువాత చేస్తానన్నా అక్కయ్య అన్నం చల్లాపోతుందని చెప్పి వెంటనే వడ్డించేస్తుంది. మధ్యాహ్నం ఒంటి గంటకు పనిమనిషి వచ్చి అంట్లు తోమిపెడుతుంది. భోజనం అయినప్పటి నుంచి సాయంకాలం దాకా ఇక పనే ఉండదు. కావాలంటే హాయిగా నిద్రపోవచ్చు. కాని పగలు నిద్రపోతే రాత్రిళ్లు ఏం చెయ్యాలి ? పగలు ఎల్లాగో కాలం గడపవచ్చు. రాత్రిళ్లు కష్టం. అందుకని కామేశ్వరి ఇలా కిటికీ దగ్గర కూర్చుంటుంది. వచ్చే వాళ్లనూ, పోయేవాళ్లనూ చూస్తూ.

ఆ భవంతిలో ఉన్న మగవాళ్లూ, పిల్లలూ ఆఫీసులకూ, స్కూళ్లకూ వెళ్లిపోతే ఇక మిగిలేది ఆడవాళ్లే. ఎంత రద్దీ ప్రదేశాలైనా మధ్యాహ్నం పూట వీధులన్నీ చిన్న బోయినట్లు కనిపిస్తాయి. ఏం తోచక, చెయ్యడానికి పనిలేక పూరికే కిటికీదగ్గర కూర్చునే కామేశ్వరి తలలో లేనిపోని ఆలోచనలన్నీ ఒక్కుమ్మడిగా వచ్చి ముసురుకుంటాయప్పుడు.

దినదిన ప్రవర్ధమాన మవుతున్న తన అందం యువకుల దృష్టిని ఆకర్షించాలని తహతహలాడుతుంది ఆమె మనసు.

ఆ రోజు కామేశ్వరి ఎప్పటిలాగే కిటికీదగ్గర కూర్చుంది. ఒకదాని వెంట మరొకటి ఆలోచనలు తరుముకొచ్చాయి. అలాగే చాలా రోజుల క్రితం జరిగిన సంఘటన ఒకటి గుర్తుకొచ్చింది.

ఆ రోజు భోజనాలయిన తరువాత ఇలాగే కిటికీ దగ్గర కూర్చుని బయటికి చూస్తోంది.



కాసేపు అలా కూర్చుని తరువాత లేచి కిటికీ చువ్వలు పట్టుకుని వంగి మళ్లీ బయటికి చూస్తోంది. ఏదో ఆలోచనలో పడిపోయిన తను పమిటకొంగు భుజం మీద నుంచి జారిపోవడం గమనించలేదు. ఒకసారి తన శరీరంకేసి చూసుకుంది. పమిట కొంగు జారి ఉండడం గమనించి వెంటనే సర్దుకుని కంగారుగా అటూ ఇటూ చూసింది. తన నెవరూ చూడటంలేదుకదా అని.

తను కంగారు పడ్డట్టుగానే ఎదురింటి డాబా మీద నిలబడి తనవేపే చూస్తున్న ఒక యువకుడు కనిపించాడు. వెంటనే శరీరంలో విద్యుత్తు పాకినట్లయింది. ఒక్కక్షణం సిగ్గుతో కుంచించుకు పోయింది తను. ఆ యువకుడు ఇంకా తనవేపే చూస్తున్నాడు. ఆమె పెదవుల మీద చిరునవ్వు మెరిసింది. ఒక్కక్షణం ఇద్దరికళ్లూ కలుసుకున్నాయి. అంతే ! పాపం ఆ అమాయకుడు కంగారు పడిపోయాడు. ఇక ఒక నిమిషం కూడా అక్కడుండకుండా ఇంట్లోకి వెళ్లిపోయాడు.

అది చూసి నవ్వాపుకోలేక పోయింది తను. పూరికే కూర్చుని కూర్చుని విసుగెత్తి కాసేపు గమ్మత్తు చేద్దామని నవ్వినంత మాత్రానికే పెళ్లి చేసుకోమని అడిగినట్లు బెదరిపోయాడు. 'ఒట్టి పిరికివాడు' అనుకుంది తనలోతనే. మరుక్షణం లోనే తన ప్రవర్తన తనకే వెగటనిపించింది. ఆ యువకుడు వెళ్లిపోయేముందు చూసిన చూపులో ఒక్క కంగారే కాక తిరస్కారం కూడా నిండి ఉంది. "ఛీ ! తనకేమయింది రోజు ? ఏమిటి ఈ ప్రవర్తన ?" అనుకుంది తను.

తన ప్రశ్నలకు చాలా రోజుల తరువాత సమాధానం దొరికింది కామేశ్వరికి. తన అక్కయ్య ఇంటికి మూడో ఇంట్లో సరోజ, సుశీల అని ఇద్దరు అమ్మాయిలతో స్నేహం ఏర్పడింది తనకు. ఆ తరువాతే తనకు జవాబు దొరకడం.

ఏదో మాటల సందర్భంలో ఆ రోజు జరిగిన సంఘటన గురించి వాళ్లతో చెప్పింది తను. అంతా చెప్పిన తరువాత "ఆ రోజు నాకేమైందో ? ఎందుకలా చేశానో ? నా కిప్పటికీ బోధపడటంలేదు." అంది.

సరోజ తన బుగ్గను మెల్లిగా గిల్లి చిలిపిగా చూస్తూ "నీకు ఏమీ కాలేదమ్మాయ్ ! ఇదంతా వయసు తెచ్చే బెడద. మీ నాన్నగారితో చెప్పి త్వరలోనే నీకో...."

"ఛీ ! నోరుముయ్ !" అని చిరుకోపం నటిస్తూ ఆమె నోటిని చేత్తో మూసింది తను.

—ఆలోచనల్లో మునిగిపోయిన కామేశ్వరి ఉన్నట్టుండి ఉలిక్కిపడింది. తన నెవరో పిలుస్తున్నారు.

"కామేశ్వరీ ! కామూ !" అన్న సుశీల గొంతు వినిపించింది.

"ఛీ ! ఈ సుశీలకు కొంచెం కూడా బుద్ధి లేదు. మగరాయుడిలా రోడ్డుమీద నిలబడి అంత బిగ్గరగా అరుస్తుందేమిటి ?" నవ్వుకుంది కామేశ్వరి. రెండు నెలలోనే తనకు అత్యంత ఆప్తురాలయిన సుశీల గురించి తను విమర్శించింది ఈ రోజే.

కామేశ్వరి మొదట ఉలిక్కిపడి తరువాత

నవ్వడం చూసిన సుశీల అక్కడినుంచే అడిగింది నవ్వుతూ.

"ఏమే పిచ్చి మొహమా! అక్కడ కూర్చుని ఏం కలలు కంటున్నావ్? నేనింత గొంతు చించుకుని అరిచినా వినిపించనంత మైమరపులో ఉన్నావన్న మాట?"

"ముందు పైకిరా సుశీ! తరువాత చివాట్లు పెడుదువుగాని."

సుశీల ఆమె మాటలను వినిపించుకోలేదు.

"ఈ వేళ ఆదివారం. పబ్లిక్ గార్డన్స్‌కైనా వెళదామని అనుకున్నాంగా! ఇంకా తయారు కాలేదా నువ్వు?"

"నేను రాను సుశీ! మా బావ ఇంట్లోలేడు. ఎవరో స్నేహితుణ్ణి చూసిరావడానికి వెళ్లాడు. ఇంట్లో మా అక్కయ్యొక్కర్తే ఉంటుంది. అందుకని...."

లోపల మంచంమీద పడుకుని ఉషకు పాలిస్తున్న శాంత "నువ్వుకూడా వెళ్ళవే కామూ! ఒక్కర్తినే ఉండడానికి నాకేమైనా భయమా?" అంది.

సుశీల మళ్లీ "అదంతా నేనొప్పుకోను. ఇంకో పావు గంటలో వస్తాను. రెడీగా ఉండు." అని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయింది.

62 వ పేజీ చూడండి

సావిత్రి సౌందర్య రహస్యం

'లక్స్ నా చర్మసౌందర్యానికి దివ్యమైనది' అన్నది ఆమె

లక్స్ టాయిలెట్ సబ్బు

సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు

4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.

LTS. 148-140 TL

హిందుస్తాన్ లీవేర్ ఉత్పత్తి

కన్నె మనసు

19 వ పేజీ తరువాయి

కామేశ్వరి అద్దం ముందు నిలబడి జడ వేసుకుంటూ, సుశీల మాటలు తలచుకుని తనలో తనే నవ్వుకుంది. 'పిచ్చి పిల్లలు ! పబ్లిక్ గార్డన్‌కి వెళ్ళి అక్కడికొచ్చే అబ్బాయిలను చూస్తూ వాళ్ళను గురించి మాట్లాడుకుంటూ కూర్చోవడంలో వీళ్ళకేం ఆనందం లభిస్తుందో ఏమో ?" అనుకుంది.

టాయిలెట్ అవుతున్న చెల్లెలి నుద్దేశించి లోపలినుంచే అడిగింది శాంత.

"కామూ ! రెండు మూడు రోజుల నుంచి చూస్తున్నాను నువ్వెందుకో ఇదివరకులా లేవు. ఒంట్లో బాగుండలేదా ?"

"అబ్బే ! ఏంలేదు. నేను మామూలుగానే ఉన్నాను."

"అబద్ధాలెందుకు చెబుతావ్ ? ఆదివారం ఎప్పుడు వస్తుందా. స్నేహితురాళ్ళతో షికారు ఎప్పుడు వెళదామా అని ఎదురు చూసేదానివి. ఈ వేళ సుశీల వచ్చినప్పుడు.... అయినా నాన్నకు ఉత్తరం రాస్తే మంచిదనుకుంటాను. త్వరగా మరో అల్లుణ్ణి వెతుక్కోమని...."

కామేశ్వరి మోహం సిగ్గుతో ఎర్రబడి పోయింది. తన హృదయంలో పక్కా వాటా గురించి, అందులో అద్దెకు దిగే విశ్వం గురించి చెలరేగుతున్న ఆలోచనలు అక్కయ్యకు తెలిసిపోయిందా ఏమిటి కొంపదీసి ?

"ఫో అక్కయ్యా ! ఏ వేళా కోళమ్మా, నువ్వూనూ !"

ప్రేమకు పగ్గాలు

డాక్టర్‌ను పిలూ ! పిల్ల ఒళ్ళు కాగిపోతోంది !"—

53

భాస్కరం తన చాతకానితనానికి పదేపదే నిందించుకున్నాడు. రాఘవేంద్రంగారు మరోసారి హెచ్చరించి వెళి పోవడంతో భాస్కరానికి పూర్తిగా తెలివివచ్చింది. మూర్తి దగ్గరికి పరిగెత్తాడు. "మూర్తీ ! ఇక నేను బ్రతకలేను.... ఏదో ఒకటి మనం వెంటనే చెయ్యాలి" అన్నాడు.

మిత్రులిద్దరూ కూలబడ్డారు. గంటల తరబడి ఆలోచించారు— సామాజికమూ అనుకున్న సమస్య అంతా సంసారికమైనదన్న విషయం తేలిపోయింది.

"ధనమ్మగారు సురేఖ శ్రేయస్సు కోరుతున్నది. జానికమ్మగారు భాస్కరం సుఖాన్నే ఆశిస్తున్నది. జయమ్మగారు ఏమనుకుంటున్నదో తెలియదు గాని పద్మావతి మాత్రం భాస్కరాన్ని దగాకోరు అనుకుంటున్నది. సురేఖ పద్మావతి కోసరం వసంత కాపురం కోసరం ధనమ్మగారికి కోపం తెప్పించడానికి పూనుకున్నది" అన్న విషయాలు తేలాయి మిత్రులిద్దరి చర్చవల్ల.

"పిన్నిని నేను ఆ తర్వాత ఎలాగో ఒప్పించుకుంటాను. ముందు ఈ రాఘవేంద్రం "జాకాల్" సంగతి ఏం చెయ్యడం ? పైగా వీడు నేను నా సవతి చెల్లెలిమీద ఈర్ష్యకొద్దీ ఇదంతా చేస్తున్నాననికూడా వాదిస్తున్నాడే ?" అని భాస్కరం దిగులుపడ్డాడు. వసంత నా చెల్లెమ్మరా ? ఆ రాస్కెల్ దాన్ని బాధపెడతాడేమోరా !" అని బాధపడ్డాడు.

మూర్తి అన్నాడు "మనుష్యుల పిరికి తనం మనసుల బలహీనతా రెండూ ఉపేక్షించడంలోనే పెరిగి పెద్ద వవుతాయి భాస్కరా ?— అంచాత మనం ముకుందరావును పట్టుకుని వసంత సతగాడు ఎంత ప్రేమిస్తున్నాడో తెలుసుకోవాలి.. అతను కూడా నీవు పద్మావతి విషయంలో అవలంబించిన పంథావే వసంత విషయంలో అనుసరించనున్నాడో...."

భాస్కరానికి మూర్తి మాటలు శూలాల్లాగ గుచ్చుకున్నాయి. విలవిలలాడుతూ "నన్ను చావనీ బ్రదర్ ! నీ సలహా వద్దూ ఏమీ వద్దు...." అంటూ అటు మొహం తిప్పేసుకున్నాడు.

మూర్తి కూడా నాలిక్కర్చుకుని "చూడు భాస్కరం ! మనం పరిస్థితులను తూచి ఆలోచించి నిర్ణయిస్తున్నాం ఇక్కడ దెప్పి పొడుపు కోసరం కాదు నేను ఈ మాటలను అనడం.... కేవలం నొప్పించక తానొవ్వక పద్ధతిలో పద్మావతినీ వసంతనూ అందరీ సుఖపెడదామనేగా...." అన్నాడు.

"సరే ! ముకుందరావుతో అన్నీ చెప్పి నీ ఇల్లు వేలం అయినా నువ్వేం నొచ్చుకోవుకదా ? అని అడుగుదామంటావు ?" భాస్కరం ఆదుర్దాగా అడిగాడు.

మూర్తి జుట్టు పీక్కున్నాడు. నుదురు గోక్కున్నాడు. "మరి ఎలారా ?" అన్నాడు.

చివరికి భాస్కరమే ఒక నిర్ణయానికి వచ్చాడు. "ముకుందరావుని వెళ్ళి అడిగివస్తాను......" అన్నాడు. అని మళ్ళీ మరో . ఆలోచనగా....

"మరి ఐదువేల రూపాయలు ఎవరు ఇస్తారు? ప్రస్తుతం.... పోనీ నాన్నగారికి చెప్పి మా ఇల్లు తాకట్టు పెట్టిస్తే— ఆ అయిదువేలో ఆరోవేలో ధనమ్మ మొహాన పారేయొచ్చును...." అన్నాడు.

"కాని.... కాని...." మూర్తి మరేమీ అనలేక పోయాడు. "సరే" నన్నాడు

భాస్కరం నేరుగా ప్రొఫెసర్ గారింటికి వెళ్ళి శలవు చెప్పేస్తానన్నాడు. మూర్తి మాత్రం "పిల్లేదు పద్మావతికి ఈ కథంతా చెప్పు.... లేకపోతే ఆమె...." అంటూ భయం వ్యక్త పరిచాడు.

భాస్కరం గుండె ఝల్లు మంది. "కాని ! మూర్తీ ! పద్మావతి కిదంతా తెలుస్తే నన్ను మళ్ళీ మొహం చూపెట్టకు మంటుందిరా ?" అన్నాడు.

మూర్తి స్తంభించి పోయాడు. రెండుక్షణాలాలోచించాడు— "అంతే నంటావా ?" అన్నాడు.

"అంతే ననుకుంటాను.... తనను చేపట్టడంలో ఇన్ని చిక్కులున్నాయి అని తెలిస్తే నా పద్మ నాకు దక్కుతుందంటావా ? నాకు మొదట్నుంచి లేనిది ఈ ధైర్యమే" నన్నాడు భాస్కరం.

"సరే ! నువ్వు ముకుంద రావుతో ప్రస్తావించు లేదా మీ నాన్నగారితోనే ఈ విషయం చెప్పు.... నేను శైలజకు విషయమంతా చెప్తాను పద్మావతికి తను చెబుతుంది" అన్నాడు మూర్తి.

"పద్మావతి నన్ను పూర్తిగా అపార్థం చేసుకుంది మూర్తీ !" భాస్కరం బాధగా మూలిగాడు. "నేను దగాకోరు ననిపించుకొని బ్రతకడం నాతరం కాదురా ! నేను దగాకోరునికాదురా ?"....

"సరే ! ఇప్పుడేమని ఏం లాభం ! ..... నువ్వు ఒక ఆడపిల్లను మోసం చేసేవని నిన్ను తెలిసిన వాళ్ళం మేం అనుకోవడం లేదుగా" అంటూ మూర్తి వెళ్ళిపోయాడు.

భాస్కరానికి ఎంత కాదనుకున్నా బ్రతుకు మీద విరక్తి కలిగింది. "పద్మావతి ఈపాటికి ఏమేనా కానివని తలపెట్టలేదుకదా ?" అనే అనుమానం కూడా గుండెలు కెలికింది.

ఎటు వెళ్తున్నాడో తెలియనంత పరాకుగా రూమ్‌కేసి వెళ్తున్న భాస్కరాన్ని పోస్టుమాన్ "సార్ ! సార్ !" అని ఆదుర్దాగా పిలిచాడు.

భాస్కరం ఉలిక్కిపడ్డాడు.

"వైర్‌సార్ ?" అన్నాడు సంతకానికి కాగితం పెన్సిలూ అందిస్తూ పోస్టుమాన్.

భాస్కరం చేతులు వణికాయి.

"తంతి" యివ్వగానే తనను తాను నమ్మలేక పోయాడు. కాళ్ళు నేలలోకి కృంగిపోతున్నట్లుంది. పిన్నికి "సీరియస్"గా ఉందన్న మాట చదవగల ధైర్యం లేదతనికి.

ఎవరేనా పట్టుకోకపోతే "పడిపోతా ననిపించింది"—

"పిన్ని.... పిన్ని...." గుండెలు పీకింది.

రూమ్‌కి పరిగెత్తాడు— "మా పిన్నికి బాగో లేదు నె వెళ్తున్నా"నన్నాడు కనిపించిన రెండు మూడు దుస్తులు అక్కడే పడి ఉన్న సంచిలో కుక్కుకుని బయటికి పరిగెత్తాడు.

"సారీ !" అంటూ అతని రూమ్మేటు కూడా ఇవతలికి వచ్చి "పద ! నేను దిగబెడతాను స్టేషన్‌కు మరేం కంగారవకు.... అంతా బాగుంటుంది.... ఎవ్వరి థింక్ విల్‌బీ ఆల్‌రైట్" అంటూ భాస్కరం చెయ్యి పట్టుకునాడు.

భాస్కరం మాట్లాడలేదు. రైలు ఎక్కాడో కూడా తెలియదు. మిత్రుడేమన్నాడో వినలేదు... మనసంతా పిన్ని దగ్గరికే వెళ్ళిపోయింది శరీరం మాత్రం రైల్లో ఆందోళన పడుతున్నది.

"పిన్ని లేకపోతే ఇక నా జీవితం ఎందుకూ ? పిన్ని నన్ను పెంచింది నన్ను మనిషిని చేసింది. కాని ఇంకా నావల్ల తను నేను ప్రయోజకుణ్ణయ్యా ననే సుఖం పొందలేదు. ఆమె.... ఆమెను నానుంచి దూరంచేయడానికి ఎవరికీ హక్కులేదు." అంటూ ఆక్రోశిస్తునే ఉందతని హృదయం.

రైలు ఎంత వేగంగా పరిగెడుతున్నా రెండు వందల మైళ్ళ దూరం కొన్ని యుగాల దూరంగా తోచింది భాస్కరానికి.... ఎందుకో ఆందోళన అధైర్యం వూరు దగ్గర పడుతున్నకొద్దీ ఎక్కువయ్యాయి.

రెండు మూడుసార్లు "వైరు"తీసి చూసుకున్నాడు. తనకు కాని చిత్త చాంచల్యం కలిగి ఇలా వెళ్తున్నాడా ? లేక నిజంగా తన పిన్నికి అంత జబ్బుగా ఉందా ?.. అనిపిస్తోంది.

"పిల్లేదు పిన్నీ పిల్లేదు పిన్నీ, నన్ను నన్ను అన్యాయం చెయ్యకు పిన్నీ...." (సశేషం)

"ఇంతకూ నా మాట నిజమేకదూ ?"

పెద్దగా నవ్వేసింది శాంత.

విశ్వం !

నిజం చెప్పాలంటే విశ్వం వస్తాడని తెలిసిన మూడు రోజులకే తను ఎంతో మారిపోయింది. ఆ ఆలోచన రాగానే కామేశ్వరి ఏదో అవ్యక్తానందం పొందింది.

అద్దంలో ప్రతిబింబిస్తున్న తన సౌందర్యాన్ని తిలకిస్తూ మైమరచి పోయింది కామేశ్వరి.

అంతలో సరోజ ఆమె ఉన్న గదిలోకి వచ్చింది. "అయిందా నీ ముస్తాబు ?" అంటూ, కామేశ్వరిని చూస్తూ అక్కడే ఆగిపోయింది.

"అబ్బ ఎంత అందంగా ఉన్నావు కామూ ! ఇవ్వాళ నిన్ను చూడ్డానికి ఎవరైనా వస్తున్నారా ఏమిటి ?"

కామేశ్వరి మాట్లాడలేక పోయింది. 'నిన్ను చూడ్డానికి ఎవరైనా వస్తున్నారా ?.... ఎవరు వస్తారు ?.... ఎవరు ? (విశ్వమా)...." అని అద్దంలో కనిపిస్తున్న ప్రతిబింబాన్ని మవునంగానే ప్రశ్నించింది కామేశ్వరి.

"ఆఁ ! అన్నట్టు ఎవరైనా వస్తున్నారా అంటే జ్ఞాపకం వచ్చింది." అంటూ ఏదో చెప్పబోయింది సరోజ. కాని అంతలోనే పక్కగది గుమ్మం దగ్గరి కెళ్లి 'వదినగారూ' అని పిలిచింది. జవాబు రాక పోవడంతో కామేశ్వరి తిరిగి "మీ అక్కయ్య ఇంట్లో లేదా ?" అని ప్రశ్నించింది.

అద్దంలోని తన ప్రతిబింబాన్నే ఇంకా చూసు కుంటున్న కామేశ్వరి అటు చూడకుండానే "ఉషకు పాలిస్తూ అక్కడే పడుకుందిగా ! లేకపోతే లోప లికి వెళ్లిందేమో !" అంది.

"ఇదిగో కామేశ్వరీ, నీకా సంగతి తెలుసా ? ఆ రోజే చెప్పాలనుకుని మరిచే పోయాను."

కామేశ్వరి ఇంకా సరోజ మాటలు వినే స్థితికి రాలేదు. అది గమనించకుండానే చెప్పుకుపోసాగింది సరోజ.

"ఖాళీ వాటాలేదూ ? అందులోకి...."

గబుక్కున ఇటు తిరిగింది కామేశ్వరి. ఆమె మొహంలో కనిపిస్తున్న ఆశ్చర్య మిళితమైన కుతూహలాన్ని చూసి సరోజ అడిగింది

"అంటే నీకూ తెలుసా ఆ సంగతి ?"

— 'నీకూ తెలుసా ?' సరోజ ఎంత పిచ్చిది ? తన విశ్వం గురించి తనకు తెలియకపోతే మరెవ రికి తెలుస్తుంది ? అయినా అతని గురించి తనకు తెలిసినవన్నీ చెప్పకుండా అలా కళ్లు తేలేసి చూస్తుందేమిటి ?— వరసగా ప్రశ్నలు ఉద్భ వించ సాగాయి కామేశ్వరి మనసులో.

"అబ్బే.... నాకేమీ తెలియదే !" అని అబద్ధం చెప్పేసింది.

"అందులోకి విశ్వం అనే యువకుడు రావా లనుకున్నాడట ! కాని...."

"(ఇప్పుడు రాడా ? విశ్వం రాడన్నమాట ! అలా మధ్యలో ఆపి నన్ను చంపకుండా పూర్తిగా చెప్పే యవే త్వరగా !)"

కామేశ్వరి గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి.

"అతను మా నాన్నగారికి తెలుసున్నవాడే. ఇక్కడే ఏదో కాలేజీలో బి. ఏ. చదువుకున్నాడట ! వయసు పాతికేళ్లుంటాయట ! చాలా తెలివైన వాడట ! అయినా అతనెంత అందంగా ఉంటా డట తెలుసా ?

("ఆ విషయం నీ కంటె నాకే బాగా తెలుసు. ఇంకా ఎక్కువే తెలుసు ! ఇప్పుడా వివరాలేమీ అక్కర్లేదు. అతనిప్పుడు వస్తాడా రాడా ? చెప్పు. అదే నాకు ముఖ్యం.")

కామేశ్వరి ఒళ్లంతా చెవులు చేసుకుని ఆతురతగా వినసాగింది.

"పాపం ! అతని అదృష్టం బాగుండలేదు. బి. ఏ. అయిన తరువాత కొన్నాళ్ళకి అతనికొక విచిత్రమైన వ్యాధి వచ్చిందట ! అదొక విధమైన వాతరోగమన్నమాట. వాలిక బిగుసుకుపోయి మాటలు పడిపోయాయట ! పాపం ఎవరైనా పలుకరిస్తే జవాబు చెప్పలేక కన్నీరు కార్చేవాడట!"

వింటున్న కామేశ్వరి మొహం పాలిపోయింది. కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

స్నేహితురాలిలో కలిగిన మార్పును గమనించిన సరోజ తను కథ చెప్పిన విధం ఆమెనంతగా కదిలించే సిందని ఊహించి ఆ కథానాయకుని విషాద గాథను మరింత సవివరంగా చెప్పసాగింది.

"ఎంతో మంది డాక్టర్లకు చూపించారట ! ఎన్నో మందులు వాడారట ! అయినా ఎవరికీ అతని వ్యాధి ఏమిటో అంతు బట్టలేదు. చివరికి ఆ వూరి డాక్టరుగారి సలహాపైన అతన్ని హైదరా బాదు తీసుకువచ్చి ట్రీట్‌మెంటు చేయించాలను కున్నారట ! వాళ్ల నాన్న మా నాన్నగారికి ఉత్తరం వ్రాశారు. మా నాన్నగారు వాళ్లకోసం ఈ ఖాళీ వాటాను అట్టే పెట్టమని ఇంటి యజమానితో చెప్పి అడ్వాన్స్ కూడా ఇచ్చేశారు. అసలు వారం రోజుల క్రితమే రావాలిసింది వాళ్లు. చెబితే నువ్వు నమ్ముతావో లేదోగాని తనను హైదరా బాదు తీసుకెళ్తారని తెలియగానే అతని జబ్బు తీవ్రరూపం దాల్చిందట !"

మొదటి బహుమతి పొందిన కథ

"తరువాత ?" అప్రయత్నంగానే అడిగింది కామేశ్వరి.

"రానురాను తన చుట్టూ ఉన్న పరిసరాలను గుర్తించలేక పోయాడట ! చివరికి ఈ ప్రపంచపు ధ్యాసే పోయిందట ! దృష్టి కూడా ఒక్కచోటే స్థిరంగా నిలిచి పోయిందట ! దానితో అతని తల్లి దండ్రులు బెంబేలెత్తిపోయి డాక్టరుకు కబురంపారట. డాక్టరు వచ్చిచూసి అదొక విధ మైన మూర్ఛ రోగం అని చెప్పాడట ! మూడు రోజుల క్రితం నాన్నగారికి ఉత్తరం వచ్చింది. అతను మూర్ఛనుంచి కోలుకోగానే తీసుకొస్తా మని.... కాని...."

"కాని.... ?" కుతూహలాన్ని ఆపుకోలేక అంది కామేశ్వరి.

"ఇవ్వాళ టెలిగ్రాం వచ్చింది. అతను చని పోయాడట !" అని ముగించింది సరోజ.

ఆమె ఆ మాట పూర్తి చేయకముందే కళ్లకు చీకట్లు క్రమ్మినట్లయి కుర్చీలో కూలబడి పోయింది కామ్వేరి.

తన స్నేహితురాలి వింత ప్రవర్తనకు కంగారు పడి పోయింది సరోజ.

"ఇదేమిటి కామూ ! ఏమైంది నీకు ? మా అక్కయ్యను పిలవనా ?" అని గాభరాగా అడిగింది.

"కంగారు పడకు సరోజా ! నాకేమీ కాలేదులే!" అంది కామేశ్వరి లేని నవ్వును తెచ్చిపెట్టుకుని.

సరోజ ఆమె మాట నమ్మలేక పోయింది. తను విశ్వం గురించి చెప్పిన చెడువార్త ఆమెను కలవర పరిచి ఉంటుందని ఇట్టే తెలుసుకుంది. ఏదో తప్పు చేసినదానిలా "క్షమించు కామేశ్వరీ ! అతను మీకేమైనా బంధువా ?" అంది కామే శ్వరి వీపు నిమురుతూ.

అంతవరకూ ఎంతో కష్టం మీద బిగపట్టిన కన్నీరు కట్టలు తెంచుకుని వచ్చేసింది కామేశ్వ రికి.

సరోజ ప్రశ్నకు అవునన్నట్టు తలూపింది.

"వెరిసారీ కామేశ్వరీ ! అతను మీకు బంధు వని నాకు తెలియనే తెలియదు. క్షమించు. మన సును కాస్త కుదుట పరచుకో ! ఇవాళ నువ్వు ఎక్క డికీ రానక్కర్లేదులే ! సుశీలతో చెప్పి ఇవాల్టి ప్రోగ్రాం కాన్సిల్ చేస్తాను." అంది.

ఏదో చెప్పబోయిన కామేశ్వరిని మాట్లాడ నివ్వకుండా "ఇప్పుడేం మాట్లాడకు కామేశ్వరీ నువ్విప్పుడు తేరుకో, నీ మనసును కష్టపెట్టి నందుకు క్షమిస్తావు కదూ !" అని చెప్పి సరోజ అక్కడి నుంచి వెళ్లిపోయింది.

ఆమె వెళ్లిపోయిన కాసేపటికి ఆమె తలలో ఏదో మెరిసినట్లయింది. మూడు రోజుల క్రితం తను విశ్వం గురించి విన్న మాటలకు అర్థం ఇప్పుడు బోధపడింది. "ఆ అబ్బాయి పేరు విశ్వ మట ! పాతికేళ్లుంటాయట ! చాలా తెలివైన వాడట ! అందంగా ఉంటాడట !!" అంతే. తరువాత ఆ గోలలో వినిపించలేదు తనకు.

ఆ మిగతా మాటలు ఏమై ఉంటాయి ? బహుశా అతని జబ్బును గురించి అయి ఉండాలి. కాని ఆ వినిపించిన మాటల్లోనే తనకు కావలసిన అర్థాన్ని ఊహించుకుంది తను.

తన పిచ్చితనానికి తనకే నవ్వొచ్చింది. బిగ్గరగా నవ్వాలనిపించింది.

ఛీ ! తన పిచ్చి కాకపోతే అతనెవరో ముక్కూ మొహమూ ఎరుగని వాడిని గురించి విన్న మాట లను ఆధారం చేసుకుని, అతని గురించి ఆశలు రేపుకుని, కలలుకని, అతను చనిపోయాడని తెలియగానే తనింతగా ఏడుస్తుందా ? తను ఒట్టి పిచ్చిది. ఈ సంగతి అక్కయ్యకూ బావకూ తెలిస్తే ఎంత నవ్వుతారోకదా ! తనకే నవ్వాలనిపి స్తోంది. కాని చిత్రమేమిటంటే తను ఎంతగా నవ్వాలని ప్రయత్నించినా నవ్వేరావడంలేదు. దానికి బదులుగా దుఃఖమే వస్తోంది.

విశ్వం చనిపోతే తనెందుకు ఏడవడం ? అత నికీ, తనకూ సంబంధమేమిటి ?

ఈ మాటను తన మనసు ఒప్పుకోవడంలేదు.

తన మానసగర్భంలో ఉద్భవించి, తన శరీరాన్నంతా ఆక్రమించేసిన విశ్వం చనిపోవడం సాధ్యమా ?

ఏమో తెలియదు.

మరి తన కన్నీళ్ల కర్థం. . . . ? ★